PRGI NO: TGTEL/25/A2356

# మేకార్తి దినపత్రిక

బుధవారం 06-05-2026 | పేజీలు : 6 | వెల రు : 4/- | సంపుటి : 1 సంచిక : 242 | WWW.MEKARTHI DINAPATRIKA.COM

జర్నలిస్టులకు ఆహ్వానం
నూతనంగా ప్రారంభించిన
మేకార్తి దినపత్రిక పత్రికలో
అన్ని జిల్లాలలో స్టాఫర్లుగా,మండలాల్లో విలేకర్లుగా పనిచేయుటకు
జర్నలిస్టులు కావలెను
సంప్రదించాల్సిన నెంబర్స్
9014726022,6302041083

# ఈ ఎన్నికలు ఎప్పటికీ గుర్తుండిపోతాయి: ప్రధాని మోదీ

- 2026 ఎన్నికలు ఎప్పటికీ గుర్తుండిపోతాయని ప్రధాని మోదీ వ్యాఖ్య
- పశ్చిమ బెంగాల్‌లో భాజపా విజయం పై హర్షం వ్యక్తం
- అస్సాంలో ఎన్డీయేకు ప్రజల మళ్లీ ఆశీర్వాదం
- తమిళనాడులో టీవీకే అద్భుత ఫలితాలపై ప్రశంస
- ప్రజాశక్తిదే విజయం, సుపరిపాలనకు మద్దతు లభించిందని వ్యాఖ్య
- అన్ని వర్గాలకు అవకాశాలు కల్పించే ప్రభుత్వం లక్ష్యం
- కార్యకర్తల కృషి వల్లే బెంగాల్‌లో చారిత్రాత్మక విజయం
- కేరళలో యూడీఎఫ్‌కు అభినందనలు, కేంద్రం సహకారం హామీ
- పుదుచ్చేరిలో ఎన్డీయేకు మరోసారి అధికార మద్దతు

పశ్చిమ బెంగాల్‌లో కమలం వికసించిందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో భాజపా విజయంపై ఆయన ఈమేరకు స్పందించారు. 2026 ఎన్నికలు ఎప్పటికీ గుర్తుండిపోతాయన్నారు. మరోవైపు.. అస్సాం ప్రజలు మరోసారి ఎన్డీయేను ఆశీర్వదించారని పేర్కొన్నారు. తమిళనాడులో టీవీకే అద్భుతమైన ఫలితాలు సాధించిందన్నారు. తమిళనాడు పురోగతికి, అక్కడి ప్రజల సంక్షేమానికి కేంద్రం పాటుపడుతూనే ఉంటుందని చెప్పారు."బెంగాల్ ఎన్నికల్లో ప్రజాశక్తిదే పైచేయి అయ్యింది. భాజపా సుపరిపాలన రాజకీయాలు ఘన విజయం సాధించాయి. ప్రజలు అద్భుతమైన తీర్పు ఇచ్చారు.



2లో..

# కింగ్ మేకర్ కాదు 'కింగే'..

## పోటీ చేసిన రెండు చోట్లా 'విజయ్'మే!



2లో..

# దేశమంతా డబుల్ ఇంజన్ సర్కార్ ఖాయం

స్థానిక వ్యతిరేకతతోనే కేరళలో కాంగ్రెస్ విజయం

కేంద్ర మంత్రి బండి సంజయ్ వ్యాఖ్య



2లో..

# ఈ ఫలితాలను చూస్తే.. తెలంగాణలోనూ భాజపాదే అధికారం:



2లో..

# మోడీ నాయకత్వానికి ప్రజల మద్దతు

## ఎన్నికల ఫలతాలపై చంద్రబాబు నాయుడు

- ఐదు రాష్ట్రాల ఫలితాల నేపథ్యంలో సీఎం చంద్రబాబు కీలక వ్యాఖ్యలు
- బెంగాల్, అస్సాం, పుదుచ్చేరిలో ఎన్డీఏ ముందంజపై స్పందన
- ప్రజలు మళ్లీ మోదీ నాయకత్వానికి మద్దతు ఇస్తున్నారని అభిప్రాయం
- ఎన్డీఏ ప్రదర్శన ట్రెండ్ స్పష్టంగా కనిపిస్తోందని వ్యాఖ్య
- మోదీపై ప్రజల విశ్వాసం తగ్గకుండా మరింత పెరిగిందని చెప్పిన సీఎం
- దేశ అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజల ఓటుతో మద్దతు

ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాల నేపథ్యంలో పశ్చిమ బెంగాల్, అస్సాం, పుదుచ్చేరిలో ఎన్డీఏ అభ్యర్థులు ముందంజలో కొనసాగుతున్న తరుణంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రజలు మరోసారి ప్రధానమంత్రి నరేంద్రమోదీ నాయకత్వానికి మద్దతు తెలుపుతున్నారని సీఎం పేర్కొన్నారు. ఎన్నికల ఫలితాల ట్రెండ్‌ను పరిశీలిస్తే ఎన్డీఏ అభ్యర్థుల ప్రదర్శన స్పష్టంగా కనిపిస్తోందని చెప్పుకొచ్చారు. ప్రజల్లో మోదీపై విశ్వాసం తగ్గలేదని, మరింతగా పెరిగిందని అభిప్రాయపడ్డారు. దేశ అభివృద్ధి దిశగా కేంద్రప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాల కు ప్రజలు తమ ఓటు ద్వారా మద్దతు ఇస్తున్నారని వ్యాఖ్యానించారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా సీఎం పోస్టు పెట్టారు. 2047 నాటికి భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా మార్చాలనే 'వికసిత భారత్' లక్ష్యానికి ప్రజలు మద్దతు తెలుపుతున్నారని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. ఈ దిశగా కేంద్రప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ప్రజల్లో విశ్వాసాన్ని పెంచుతున్నాయని తెలిపారు. 'సబ్ కా సాథ్, సబ్ కా వికాస్' అనే నినాదం కేవలం మాటలకే పరిమితం కాకుండా, క్షేత్రస్థాయిలో ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే విధంగా అమలవుతోందని సీఎం కొనియాడారు. అభివృద్ధి ఫలాలు ప్రతివర్గానికీ అందేలా ప్రధాని మోదీ చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. ఈ ఎన్నికల ఫలితాలు ఎన్డీఏ కూటమిని మరింత ఐక్యంగా, బలంగా మారుస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. దేశ అభివృద్ధి కోసం కేంద్రం, రాష్ట్రాల మధ్య సమన్వయం మరింత పెరుగుతోందని పేర్కొన్నారు. ప్రస్తుత ఫలితాలు మోదీ నాయకత్వంపై ప్రజల్లో పెరుగుతున్న విశ్వాసానికి నిదర్శనమని, 'వికసిత భారత్' దార్శనికతకు ఇది బలమైన మద్దతని సీఎం చంద్రబాబు అభిప్రాయపడ్డారు. 'సబ్ కా సాథ్' స్ఫూర్తితో దూసుకెళ్తున్న ఎన్డీఏ ప్రజల ఆకాంక్షలను ప్రతిబింబిస్తూ మరింత బలోపేతం అవుతుందని ఉద్ఘాటించారు.



# పార్టీ స్థాపించిన అనతి కాలంలోనే గొప్ప విజయం..

## విజయ్‌పై పవన్ కల్యాణ్

అమరావతి: నాలుగు రాష్ట్రాలు, ఒక కేంద్రపాలిత ప్రాంతం ఎన్నికల ఫలితాల్లో మరోసారి ఓటర్ల చైతన్యం స్పష్టంగా కనిపించిందని ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. పాలన నచ్చితే మళ్లీ మళ్లీ గెలిపిస్తారని.. నచ్చకపోతే నిర్దాక్షిణ్యంగా ఓడిస్తారనడానికి ఈ ఫలితాలే చక్కటి ఉదాహరణ అని పేర్కొన్నారు. తమిళనాడు, కేరళ, పశ్చిమ బెంగాల్ ప్రజలు ఈసారి మార్పును బలంగా కోరుకున్నారన్నారు. అస్సాం, పుదుచ్చేరిలో తమ ప్రాభవాన్ని నిలబెట్టుకుని.. పశ్చిమ బెంగాల్ ప్రజల మనసును గెలుచుకున్న భాజపా విజయం వెనక ఆ పార్టీ అగ్రనాయకత్వం అకుంఠిత దీక్ష ఉందని కొనియాడారు.



2లో..



# రాష్ట్రంలో మరో మూడ్రోజులు భిన్న వాతావరణ పరిస్థితులు

అమరావతి: ఏపీలో మరో మూడు రోజులు భిన్న వాతావరణ పరిస్థితులు కొనసాగనున్నాయని విపత్తుల నిర్వహణ సంస్థ అధికారులు వెల్లడించారు. కొన్ని ప్రాంతాల్లో ఎండల తీవ్రత, మరికొన్ని ప్రాంతాల్లో వర్షాల ప్రభావం ఉంటుందని తెలిపారు. విదర్భ నుంచి తెలంగాణ, రాయలసీమ, తమిళనాడు మీదుగా కొమోరియన్ ప్రాంతం వరకు ద్రోణి విస్తరించి ఉందని.. దీని ప్రభావంతో రేపు పార్వతీపురం మన్యం, అల్లూరి, పోలవరం, విశాఖపట్నం జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురవనున్నాయని తెలిపారు.

2లో..

# రైతులను మోసం చేస్తున్న కాంగ్రెస్



కొనుగోళ్లు లేక అన్నదాతల ఆగమాగం

శనగ పంట చేతికి వచ్చినా కొనుగోళ్లు ఏవీ

సదాశివపేటలో రైతులను పరామర్శించిన కెటిఆర్

# హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ప్రకటించిన టీజీ 20 ప్రీమియర్ లీగ్ ను తక్షణమే నిలిపివేయాలి

మేకార్తి దినపత్రిక మే 05 సిద్దిపేట మండల రిపోర్టర్ పోతుల రంజిత్ కుమార్

హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ప్రకటించిన టీజీ 20 ప్రీమియర్ లీగ్ ను తక్షణమే నిలిపివేయాలని లేకపోతే చట్ట పరమైన చర్యలు తప్పవని టిసిఎస్ స్పష్టం చేసింది. ఈ సందర్భంగా తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ సిద్దిపేట జిల్లా కన్వీనర్ చెంది రెడ్డి నరేందర్ రెడ్డి మంగళవారం పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు. హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ హెచ్ సి ఏ చేస్తున్న రాష్ట్రవ్యాప్తంగా విస్తరణ ప్రచారం పూర్తిగా అసత్యమని రాష్ట్రవ్యాప్తంగా క్రికెట్ అభివృద్ధి చేసేందుకు అవసరమైన జిల్లా స్థాయి నిర్మాణం,కమిటీల మౌలిక సదుపాయాలు,ఆటగాళ్ల నెట్వర్క్ లేదా వ్యవస్థ హెచ్ సి ఏ వద్ద లేదని అందుకే గత 80 సంవత్సరాలుగా హెచ్ సీఏ తెలంగాణ జిల్లా వ్యాప్తంగా ఏమి చేయలేక పోయిందని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బీసీసీఐ నిబంధనల ప్రకారం అవసరమైన పూర్తి నిర్మాణం డిస్ట్రిక్ట్ కమిటీ,ప్లేయర్ రిజిస్ట్రేషన్ సిస్టం,టోర్నమెంట్ సెలక్షన్స్, కోచింగ్,మ్యాచ్ ఆర్మీస్ట్రేషన్ ఫ్రేమ్ వర్క్ ఏర్పాటు చేసి రోడ్డు క్రికెట్ వివరిస్తూ నిరంతరం నడుపుతున్న ఏకైక సంస్థ తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ అని స్పష్టం చేశారు. హెచ్ సి ఏ,టి సి ఏ తో ఎలాంటి




సంప్రదింపులు లేకుండా ఏకపక్షంగా లోగో ఆవిష్కరణ ఫ్రాంచైజీల కోసం ఈ ఓ ఐ ప్రక్రియ ప్రారంభం అలాగే గవర్నమెంట్ కౌన్సిల్ ప్రకటించడం వంటి చర్యలు తీసుకోవడం బీసీసీఐ ఆదేశాలు నిబంధనలకు విరుద్ధమని టిసిఏ డిస్ట్రిక్ట్ కమిటీ పేర్కొంది. ఇప్పటికీ బొంబాయి హైకోర్టులో కేసు తుది తీర్పు కోసం పెండింగ్లో ఉన్న సమయంలో హెచ్ సి ఏ ఇలాంటి నిర్ణయాలు తీసుకోవడం కోర్టు ధిక్కరణగా భావించాల్సి వస్తుందన్నారు. బీసీసీఐ రాజ్యాంగంలోని రూల్ 28 రూల్ 30 రూల్ 31 ప్రకారం బీసీసీఐ, హెచ్ సి ఏ జనరల్ బాడీ ముందస్తు అనుమతి లేకుండా టి20 టోర్నమెంట్ నిర్వహించడం చట్టవిరుద్ధమని అలాగే ఐపీఎల్ జరుగుతున్న సమయంలో కానీ ముందు ఆ తర్వాత 15 రోజుల బఫర్ పీరియడ్లో స్టేట్ లీగ్స్ నిర్వహించకూడదనే నిబంధనను కూడా హెచ్ సీఏ ఉల్లంఘిస్తోందని టిసిఏ తెలిపింది. ఈ అనుమతి లేని టోర్నమెంట్లలో పాల్గొంటే ఆటగాళ్లు,కోచులు,అంపైర్లు కూడా క్రమశిక్షణ చర్యలకు గురయ్యే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. యువ క్రీడాకారుల భవిష్యత్తును హెచ్ సి ఏ ప్రమాదంలోకి నెట్టుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. టి సి ఏ గత 12 సంవత్సరాలుగా తెలంగాణ జిల్లాల్లో అభివృద్ధి చేసిన గ్రస్రోట్ క్రికెట్ వ్యవస్థను అక్రమంగా ఆక్రమించుకోవడమే హెచ్ సీఏ లక్ష్యమని పేర్కొంటూ తెలంగాణ జిల్లా సరిహద్దుల్లోకి చొరబడేందుకు ప్రయత్నిస్తే ఇప్పటికే ఉన్న కేసులతో పాటు కొత్త ఫిర్యాదులు కఠిన న్యాయపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్ సి ఏ ను హెచ్చరించారు. అందుకే హెచ్ సీఏ నిర్వహిస్తున్న టీజీ 20 లీగ్ ను తక్షణమే నిలిపివేయాలని,తెలంగాణ పేరుతో నిర్వహించే ఏ లీగైనా కూడా పారదర్శకంగా చట్టబద్ధంగా టిసిఏ కమిటీలు హెచ్ సి ఏ జిల్లా క్రికెటర్లకు సరైన ప్రాతినిధ్యంతో బీసీసీఐ నిర్వహించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు మైలారం బాలరాజ్,ఉమాపతి,బోనాల శ్రీనివాస్,గజ్వేల్ క్రికెట్ అసోసియేషన్ ఇంచార్జ్ హరి పాల్గొన్నారు.

# బయోగ్యాస్కు భూమి పూజ చేసిన డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క మంత్రులు



మేకార్తి దినపత్రిక మీ మే 5 గంభీరావుపేట మండల రిపోర్టర్

రాజన్న సిరిసిల్ల, గంభీరావుపేట మండలకేంద్రంలో డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క మరియు మంత్రుల పర్యటన భట్టి విక్రమార్క వాయిస్ : గడ్డి ద్వారా గ్యాస్ ఉత్పత్తి చేయవచ్చు, ఆ గ్యాస్ ద్వారా ఆదాయం పొందవచ్చుఎక్కువ కాలం రైతులకు ఆదాయం వచ్చే విధంగా బయోగ్యాస్ ప్లాంట్ ను ప్రారంభించడం జరిగింది గ్రీన్ ఎనర్జీ కోసం ప్రపంచం మొత్తం ఇలోచన చేస్తా ఉంది. ఎండిపోయిన వ్యర్థాలను కాల్చడం వల్ల పర్యావరణానికి హాని కలుగుతుంది. మనం సమాజానికి ఏరకంగా ఆహారాన్ని అందిస్తున్నామో అదే రకంగా కాలుష్యం లేని ప్రకృతిని భవిష్యత్తుకు అందించాలి. పప్పు ధాన్యాలు,మిల్లెట్ల వంటి పంటల ద్వారా ఎక్కువ లాభాలు పొందవచ్చు. వీటికోసం ప్రభుత్వం కూడా రైతులకు సహకారం అందిస్తోంది. కేంద్ర ప్రభుత్వం ఎంఎస్పి ప్రకటించి రాష్ట్ర ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేశాక కేంద్రం కొనుగోలు చేయడంలేదు. ప్రకటించినఎంఎస్పీప్రకారంకేంద్రం కొనుగోలు చేయడంలో వెనకడుగు వేయవద్దని కోరుతున్నాం. ఓ పక్క కేంద్రం ఎంఎస్పీప్రకటిస్తూ మరోపక్క కొనుగోలు చేయకపోవడం రైతులను మోసం చేయడం అవుతుంది. కేంద్రం ఇప్పటి వరకు రాష్ట్రంలో ఏ ప్రాజెక్ట్ కు జాతీయ హోదా ఇవ్వలేదు.

# ఆయిల్ పామ్ విస్తీర్ణం పెంపుదలపై అవగాహన సదస్సు.

మేకార్తి దినపత్రిక మే 05 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.

ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళికలో భాగంగా ఉద్యానపంటల సాగును ప్రోత్సహిస్తూ, ఆయిల్ పామ్ విస్తీర్ణం పెంపుదల దిశగా బచ్చన్నపేట మండలం శ్రీనివాస్ గార్డెన్లో తెలంగాణ రాష్ట్ర ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ ఛైర్మన్ జంగా రాఘవ రెడ్డి నేతృత్వంలో నిర్వహించిన ఆయిల్ పామ్ తోటల పెంపకం పై రైతుల అవగాహన సదస్సులో జనగామ నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు మరియు నియోజకవర్గ ఇంచార్జీ కొమ్మూరి ప్రతాప్ రెడ్డి గ పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ, భారతదేశం వ్యవసాయ దేశం కావడంతో రైతు బాగుంటేనే దేశం అభివృద్ధి సాధ్యమని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు పెద్దపీట వేస్తూ, వారి ఆర్థికాభివృద్ధి కోసం కృషి చేస్తోందని తెలిపారు. గతంలో ఏ ప్రభుత్వం కూడా రైతుల సంక్షేమానికి ఈ స్థాయిలో ప్రాధాన్యం ఇవ్వలేదని అన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా రైతులు పంటల మార్పిడి చేపట్టాలని, లేకపోతే భూములు సారాన్ని కోల్పోయి నిరుపయోగంగా మారే ప్రమాదం ఉందని సూచించారు. ముఖ్యంగా ఆయిల్ పామ్ పంట రైతులకు స్థిరమైన ఆదాయం ఇచ్చే లాభదాయక కమర్షియల్ పంటగా నిలుస్తుందని, ఎకరానికి సుమారు లక్ష యాభై వేల రూపాయల వరకు ఆదాయం పొందే అవకాశం ఉందని వివరించారు. అదనంగా ప్రభుత్వం ఆయిల్ పామ్ సాగుకు ఎకరానికి రూ. 42,000 వరకు ఆర్థిక సహాయం అందజేస్తోందని, ఆయిల్ పామ్ మొక్కలను ఉచితంగా అందించడంతో పాటు వ్యవసాయ పనిముట్లపై సబ్సిడీ కూడా కల్పిస్తున్నదని తెలిపారు. అలాగే ఆయిల్ పామ్ సాగులో అనుసరించాల్సిన పద్ధతులు, మార్కెటింగ్ సదుపాయాలు, ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలు వంటి అంశాలపై రైతులకు సమగ్ర అవగాహన కల్పించారు. కావున రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఆయిల్ పామ్ సాగును విస్తరించి ఆర్థికంగా బలోపేతం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జనగామ



వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బానుక శివరాజ్ యాదవ్ , జనగామ మున్సిపాలిటీ ఛైర్పర్సన్ కదకంచి బాలమణి, బచన్నపేట సర్పంచ్ అల్వాల నర్సింగ రావు , చేర్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్పర్సన్ నల్లనగుల శ్వేత , చేర్యాల ~ూహీూ కమిటీ చైర్మన్ తిరుపతి, రాష్ట్ర కిషన్ సెల్ కోఆర్డినేటర్ నిడిగొండ శ్రీనివాస్ స్థానిక సర్పంచులు, జనగామ మున్సిపల్ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ఆయిల్ ఫెడ్ సంస్థ యొక్క ప్రభుత్వ సిబ్బంది మరియు రైతులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి సత్కారం.



మేకార్తి దినపత్రిక మే 5 సిద్దిపేట జిల్లా ఇంచార్జ్ పాపని స్వామి ప్రతినిధి.

సిద్దిపేట జిల్లా మిరుదొడ్డి మండలంలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి సత్కారం. దుబ్బాక నియోజకవర్గంలోని మిరుదొడ్డి మండల కేంద్రంలో రామాలయంలో నిర్వహించిన సత్కార కార్యక్రమంలో దుబ్బాక శాసనసభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు. ఇటీవల విడుదలైన 10వ తరగతి ఫలితాల్లో 500కు పైగా మార్కులు సాధించిన మండలంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులను ఆయన ప్రత్యేకంగా అభినందించి సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు కష్టపడి చదివి అద్భుతమైన ఫలితాలు సాధించడం ఎంతో గర్వకారణమని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్నా, పట్టుదలతో చదివితే ఎలాంటి లక్ష్యాన్నైనా చేరుకోవచ్చని విద్యార్థులకు సూచించారు. ప్రస్తుతం ఉన్న ప్రభుత్వం విద్యార్థుల సమస్యలను పూర్తిగా పట్టించుకోవడం లేదని, సరైన మౌలిక వసతులు, సదుపాయాలు అందించడంలో విఫలమైందని విమర్శించారు. అయినప్పటికీ విద్యార్థులు ఆ పరిస్థితులను అధిగమించి తమ ప్రతిభను నిరూపించుకోవాలని పిలుపునిచ్చారు. విద్య ఒక్కటే కాదు, క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు వంటి అన్ని రంగాల్లో కూడా రాణించి సమగ్ర అభివృద్ధి సాధించాలని విద్యార్థులకు సూచించారు. పరీక్షల్లో ఆశించిన ఫలితాలు రాకపోయినా, మార్కులు తక్కువ వచ్చినా నిరుత్సాహపడవద్దని, ఫెయిల్ అయిన విద్యార్థులు కూడా ధైర్యంగా ముందుకు సాగాలని ప్రోత్సహించారు. జీవితం ఒక్క పరీక్షతో నిర్ణయించబడదని, మరిన్ని అవకాశాలు ముందున్నాయని తెలిపారు. విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత లక్ష్యాలను పెట్టుకుని, సమాజానికి ఉపయోగపడేలా ఎదగాలని ఆకాంక్షించారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సహకారం వల్లే ఈ విజయాలు సాధ్యమయ్యాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ భూ రక్షణ సమితి (ఎదీ=ూ) రాష్ట్ర ఉపాధ్యక్షులుగా మిద్దెపాక సిద్దులు నియామకం

మేకార్తి దినపత్రిక మే 05.సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.

హైదరాబాద్ అసైన్డ్ భూములకు యాజమాన్య హక్కులు సాధించే లక్ష్యంతో పనిచేస్తున్న తెలంగాణ భూ రక్షణ సమితి (ఎదీ=ూ) =వస్త్రస చీశీ. 319/2022 రాష్ట్ర ఉపాధ్యక్షులుగా మిద్దెపాక సిద్దులు నియమితులయ్యారు. హైదరాబాద్ లో జరిగిన "పేదల అసైన్డ్ భూముల యాజమాన్య హక్కుల సాధన" రాష్ట్ర స్థాయి సమావేశంలో ఎదీ=ూ రాష్ట్ర అధ్యక్షులు బుగ్గ మైసన్న చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజ్ ప్రిన్సిపాల్ ఆచార్య కాశీం హాజర్రై, అసైన్డ్ భూముల చట్టపరమైన అంశాలు, +ూ 166, +ూ 59 అమలు తీరుపై సమగ్రంగా వివరించి, ఉద్యమ కార్యాచరణకు దిశానిర్దేశం చేశారు. సమావేశంలో తీసుకున్న కీలక తీర్మానాలు: 1. హైకోర్టులో ూ×ూ: 2015 తర్వాత జరిగిన అక్రమ అసైన్డ్ భూముల రిజిస్ట్రేషన్లపై, 24 లక్షల ఎకరాల పేదల భూముల పరిరక్షణ కోసం తక్షణమే తెలంగాణ హైకోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యం (ూ×ూ) దాఖలు చేయాలని తీర్మానించారు. 2. సిట్ విచారణ: +ూ వీం. చీశీ. 166 తేది 16-11-2015 ను ఉల్లంఘించి జరిగిన రిజిస్ట్రేషన్లపై సిట్ విచారణ జరిపించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 3. ఐష్ణుతీఖఅఱ ప్రక్షాళన: పట్టా భూములను కూడా తప్పుగా "హతీశీష్ట్రఱఎఱవస -ూాంఱస్త్రఅవస ఖఱఅ" జాబితాలో చేర్చడాన్ని ఖండిస్తూ, 30 రోజుల్లో వాటిని తొలగించాలని కోరారు. 4. 1958 ముందు భూములు: కుటుంబ నియంత్రణ, ఎక్స్-సర్వీస్‌మెన్, రాజకీయ బాధితులకు ఇచ్చిన భూములకు షరతులు లేని పూర్తి యాజమాన్య హక్కులు కల్పించాలని తీర్మానించారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు మిద్దెపాక సిద్దులు మాట్లాడుతూ, "1958 లో ప్రభుత్వమే ఆపరేషన్ చేయించి ఇచ్చిన భూమిని 65 ఏళ్ళ తర్వాత



లాక్కోవడం అన్యాయం. రాష్ట్రంలోని 24 లక్షల ఎకరాల అసైన్డ్ భూముల లెక్క తేల్చే వరకు మా పోరాటం ఆగదు. బుగ్గ మైసన్న నాయకత్వంలో, కాశీం మార్గదర్శనంలో ప్రతీ మండలంలో =ు× ఉద్యమం చేపడతాం" అని అన్నారు. ఈ సమావేశంలో 33 జిల్లాల అధ్యక్షులు, మహిళా విభాగం నాయకులు, రైతు సంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వేములవాడ రూరల్ భారతీయ జనతా పార్టీల ఆధ్వర్యంలో విజయోత్సవ సంబరాలు

వేములవాడ ఆర్ సి, మే 5, మేకార్తి దినపత్రిక ప్రతినిధి :

నిన్నటి రోజున పశ్చిమబెంగాల్ అస్సాం పుదుచ్చేరి రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలలో ఘన విజయం సాధించి భారతీయ జనతా పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసిన శుభ సందర్భంగా వేములవాడ రూరల్ పార్టీ ఆధ్వర్యంలో కోరుట్ల బస్టాండ్ లో పటాకాయలు కాల్చి మిఠాయి పంపిణీ చేసి పెద్ద ఎత్తున సంబరాలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా మండలాధ్యక్షులు బూరుగుపల్లి పరమేష్ మాట్లాడుతూ నరేంద్ర మోడీ నేతృత్వంలో ప్రపంచ దేశాలకు మార్గదర్శకంగా నేడు భారతదేశం ఎదుగుతున్న తీరును గుర్తించిన ప్రజలు బిజెపికి నీరాజనం పట్టారని పశ్చిమబెంగాల్లో ఒక నియంత పోకడతో పాలించిన మమతా బెనర్జీకి గట్టి గుణపాఠం చెప్పారని బిజెపి పాలిత రాష్ట్రాలలో అవినీతి రహిత పాలన నిరుపేదల అభివృద్ధి కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సబ్బండ వర్గాల అభివృద్ధి కోసం బిజెపి చేస్తున్న కృషికి నిదర్శనమే నిన్నటి ఫలితాలు అన్నారు. రాబోయే రోజుల్లో మన తెలంగాణ ప్రాంతంలో నిస్వార్థమైన సేవాపరుడైన నరేంద్ర మోడీ నేతృత్వంలో సుస్థిరమైన ప్రభుత్వాన్ని



ఏర్పాటు చేయడమే మా లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేస్తున్న తరుణంలో ఈ విజయం మరింత ఉత్సాహాన్ని అందిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర నాయకులు అల్లాడి రమేష్ మండల అధికార ప్రతినిధి సుంకరి నరేందర్ ప్రధాన కార్యదర్శులు వనపర్తి పరశురాము తోట శేఖర్ మండల ఉపాధ్యక్షులు లింగంపల్లి కుంటయ్య కార్యదర్శులు మంద రాజేందర్ గుమ్మడి శ్రీనివాస్ సర్పంచులు సందేసారి మల్లికార్జున్ జంకె మధు ఉప సర్పంచులు గుంటి వంశీకృష్ణ దానే తిరుపతి బూత్ అధ్యక్షులు సీనియర్ నాయకులు నందగిరి రాహుల్ గౌడ్ బండ గోపాల్ సింగరావేణి హరీష్ కల్లెడ్ల నరేష్ సాగర్ల నరేష్ సార నర్సయ్య ఆవునూరి తిరుపతి సామోజి గౌతమ్ రమేష్ నాయకులు పాల్గొన్నారు

# హిందూ ధర్మం విశిష్టత ప్రతి భారతీయుడు తెలుసుకోవాలి....

మేకార్తి దినపత్రిక, మే 05 చందుర్తి మండల రిపోర్టర్.



హిందూ ధర్మం విశిష్టతను ప్రతి భారతీయుడు తెలుసుకోవాలని తెలంగాణ సాధు పరిషత్ ఉపాధ్యక్షులు విశ్వాత్మ నందగిరి స్వామీజీ పేర్కొన్నారు. చందుర్తి మండల కేంద్రంలోని మార్కండేయ ఆలయ ఆవరణలో సోమవారం రాత్రి చందుర్తి ఉప మండలం, రామన్నపేట, తిమ్మాపూర్ గ్రామాల హిందూ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ హిందువులంతా సంఘటితమైతే సమీప భవిష్యత్‌లో భారత్ విశ్వగురుస్థానంతో పూర్వవైభవాన్ని సంతరించుకోవడం ఖాయమన్నారు. సనాతన ధర్మం సాంస్కృతి ఆచారాలను కాపాడుకోవాలన్నారు. యువత ఆధ్యాత్మిక విలువలను కాపాడాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లు పులి సత్తయ్య, కాపిల్ల శంకర్, పోతరాజు భారతి- నగేష్, ఆర్ఎస్ఎస్ జగిత్యాల జిల్లా ప్రచారక్ ఎలికట్టే మహేందర్, బిజెపినాయకులు మార్త సత్తయ్య సిరికొండ శ్రీనివాస్, మొకిలే విజేందర్, చిత్రం తిరుపతి, మర్రి రమేష్, చిలుముల హన్మయ్య చారి, గుగ్గిళ్ళ సాగర్, వివిధ గ్రామాల ప్రజలు ,తదితరులు పాల్గొన్నారు.

# జీవో నెంబర్ 07 ను రద్దు చేయాలి.

– బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య..

హైదరాబాద్ మేకార్తి దినపత్రిక మే 05:
రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో నెంబర్ 07 ను వెంటనే రద్దు చేయాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య డిమాండ్ చేశారు. ప్రభుత్వం జారీ చేసిన జీవోలో ఏమాత్రం స్పష్టత లేదని దీనితో 14 లక్షల మంది పేద విద్యార్థులు ఉన్నత విద్యకు దూరమయ్యే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ మేకల శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో విద్యానగర్ బిసి భవన్ లో సమావేశం జరిగింది. ఈ సమావేశానికి సంఘం జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ర్యాగ అరుణ్ కుమార్ తో కలిసి ఆర్ కృష్ణయ్య హాజరయ్యారు.అనంతరం సంఘం రాష్ట్ర జనరల్ సెక్రెటరీగా నందికొండ రమేష్, రాష్ట్ర జాయింట్ సెక్రటరీగా మేకల శ్రీధర్ ను నియమస్తూ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో రాష్ట్ర ప్రభుత్వం ఫీజు నియంత్రణ చట్టాన్ని అమలు చేయకుండా కాలయాపన




చేస్తుందని మండిపడ్డారు విద్యార్థుల ఖాతాలో ఫీజు రీయింబర్స్మెంట్ ఎప్పుడు జమ చేస్తారో స్పష్టత ఇవ్వకపోవడం దారుణమన్నారు. సర్కార్ నుండి నిధులు అందిన తర్వాతనే చెల్లిస్తామంటే కాలేజీ యాజమాన్యాలు అంగీకరించడం లేదని తెలిపారు. దీనితో ఫీజులు కడితేనే అడ్మిషన్లు ఇస్తామని యాజమాన్యాలు తెగేసి చెబుతున్నాయన్నారు. దీనితో పేద విద్యార్థుల తల్లిదండ్రులు అధిక వడ్డీకి అప్పులు తీసుకోవాల్సి వస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయాలని, ఫీజు నియంత్రణ చట్టాన్ని పక్కాగా అమలు చేయాలని డిమాండ్ చేశారు.

# అచ్చంపేట పట్టణంలో తాళాలు తీయక శిథిలావస్థకు చేరుకున్న గ్రంథాలయం

– చూసి చూడనట్లుగా వదిలేస్తున్న అధికారులు

మేకార్తి దినపత్రిక




నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణ కేంద్రంలో ఉన్నటువంటి గ్రంథాలయం సమయానికి తాళాలు తీయక వచ్చేటోళ్లు తిరిగి వెళ్తూ స్థానికులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. గ్రంథాలయం చూసినట్లయితే పాతబడ్డ బంగ్లా శిథిలాస్థితిలో ఉన్నట్టు పహారి గోడలు పగిలిపోవడం మరియు ప్రకృతి వనం అని ఏర్పాటు చేసి అందులో చెత్త, పిచ్చిమొక్కలు పెరగడం మున్సిపాలిటీ అధికారులు చూసి చూడనట్టుగా పట్టించుకోకుండా వదిలేయడం గమనించదగ్గ విషయం. గ్రంథాలయంలో అధికార యంత్రాంగం మనకు నెలకు జీతం వస్తుందా అనేది మాత్రమే చూసుకుంటారు కానీ, అచ్చంపేట పట్టణ కేంద్రానికి చెందిన ప్రజా ప్రతినిధి జిల్లా గ్రంథాల చైర్మన్ ఉండి కూడా అచ్చంపేట గ్రంథాలయం ఏమాత్రం అభివృద్ధి పరచకుండా కాలయాపన చేస్తున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తపరుస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి గ్రంథాలయమును పున ప్రారంభం చేయించాలని డిమాండ్ చేస్తున్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన స్నేహితులు .



మేకార్తి దినపత్రిక మే 05 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.
చేర్యాల పట్టణ కేంద్రం జి ఎన్ ఆర్ గార్డెన్ లో జాతీయ మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి బుట్టి రాజేశ్వరి సత్యనారాయణ కూతురు వివాహమునకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన శుభాకాంక్షలు తెలిపిన స్నేహితులు. ఈ కార్యక్రమంలో వాజీద ఖానం, భాగ్యలక్ష్మి, వినోద, నరసమ్మ, లత, సుగుణ, గోపాలకృష్ణ, శ్రీనివాస్, శ్రావణ్, యాదగిరి, అత్తర్ ,నవీన్, రమేష్ ,వెంకట్, పశు పతి ,సత్యం ,జనార్ధన్, నాగరాజు, యాదయ్య, మల్లయ్య, లింగం, బిక్షపతి, నవజీవన్, తదితరులు పాల్గొన్నారు.

# కొండా సురేఖ హిందువుల మనోభావాలను దెబ్బతీసినందుకు వెంటనే మంత్రి పదవికి రాజీనామా చేయాలి



మేకార్తి దినపత్రిక మే 5 గంభీరావుపేట మండల రిపోర్టర్
రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో ఈరోజు కొండ సురేఖ వ్యాఖ్యలపై బిజెపి నాయకులు ఆమె చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ ఆమె దేవాదాయ శాఖ మంత్రిగా ఉండి ఆమె జైశ్రీరామ్ అంటే డబ్బులు పడతాయా అని అనడం హిందువుల మనోభావాలను దెబ్బతీసినట్టే అని ఆమె వెంటనే దేవదాయ శాఖ మంత్రి పదవికి రాజీనామా చేయాలని బిజెపి నాయకులు ఖండించారు ఈ కార్యక్రమంలో మేకార్తి శ్రీనివాస్ దేవేందర్ యాదవ్ పాల్గొన్నారు

# పశ్చిమ బెంగాల్లో గెలుపు సంబరాలు

మేకార్తి దినపత్రిక



ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి యాదాద్రి భువనగిరి జిల్లాలో బిజెపి నాయకులతో కలిసి పశ్చిమబెంగాల్ గెలుపు సంబరాలు చేసుకున్నారు. ఈనెల 10వ తేదీ నాడు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ హైదరాబాద్ విచ్చేస్తున్న సందర్భంగా పెద్ద సంఖ్యలో ప్రజలు రావాలని దీనికి భువనగిరి జిల్లా నుంచి అత్యధికంగా విచ్చేసి నరేంద్ర మోడీకి మద్దతుగా నిలవాలని కోరారు. బెంగాల్ ల గెలుపుతో నరేంద్ర మోడీ కి బలం మరింత చేకూరిందని ధర్మం వైపు నిలబడిన పశ్చిమబెంగాల్ ఓటర్లకు ప్రత్యేక కృతజ్ఞతలు అలాగే వివిధ రాష్ట్రాల్లో వివిధ ప్రభుత్వాలు ఏర్పాటు చేస్తున్న ప్రభుత్వ నాయకులకు శుభాకాంక్షలు అని రాబోయేది తెలంగాణలో బిజెపి ప్రభుత్వం అని ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి అన్నారు అనంతరం టపాసులు పేల్చి భువనగిరి చౌరస్తాలో మిఠాయిలు పంచారు.

# రైతన్న కోసం కదం తొక్కిన రామన్న రైతు పండించిన ధాన్యం కొనకుండా నిర్లక్ష్యం వహిస్తూ



మేకార్తి దినపత్రిక, మే 05 ప్రతినిధి
రైతులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్న రైతు ద్రోహి రేవంత్ సర్కార్
గీసుగొండ మండలం, ఊకల్ సొసైటీలోని మొక్కజొన్న కొనుగోలు కేంద్రంలో తీవ్ర ఆందోళనలో ఉన్న రైతులతో మాట్లాడి ఈ దద్దమ్మ కాంగ్రెస్ సర్కార్ ధాన్యం కొనేదాకా మీ తరపున మేము కొట్లాడుతాం.. అని ధైర్యం చెప్పిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్.

# దివ్యాంగులకు ఉచిత స్కూటీలు, అంగన్వాడి టీచర్లకు స్మార్ట్ ఫోన్లు పంపిణీ.





మేకార్తి దినపత్రిక మే 05 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.
ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆందోల్ – జోగిపేట మున్సిపాలిటీ పరిధి లోని శ్రీరామ గార్డెన్ లో జిల్లా మహిళా, శిశు, దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ, తెలంగాణ దివ్యాంగుల సహకార సంస్థ ఆధ్వర్యంలో దివ్యాంగులకు ఉచిత స్కూటీలు, అంగన్వాడీ టీచర్లకు స్మార్ట్ ఫోన్ ల పంపిణీ కార్యక్రమం లో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో 10 మంది దివ్యాంగులకు స్కూటీ లను, 286 మంది అంగన్వాడి టీచర్లకు స్మార్ట్ ఫోన్లను మంత్రి దామోదర్ రాజనర్సింహ పంపిణీ చేశారు.

3

# పూర్వ విద్యార్థుల సమ్మేళనం.




మేకార్తి దినపత్రిక మే 05 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.
సిద్దిపేట జిల్లా మద్దూరు మండలం నరసాయపల్లి గ్రామం 2002 2003 వ సంవత్సరం పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఘనంగా నిర్వహించారు .ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు పాల్గొన్నారు ఇలాంటి కార్యక్రమాలు ద్వారా చిన్ననాటి స్నేహితులను కలుసుకోవడం చాలా సంతోషంగా ఉందని తెలియజేశారు చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకొని ఉపాధ్యాయులు చాలా సంతోషం వ్యక్తం చేశారు

# కేరళలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడం ఆనందం వ్యక్తం చేసిన :జల్లి పల్లి దేవరాజు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు

మేకార్తి దినపత్రిక




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జల్లిపల్లి దేవరాజు అశ్వరావుపేట మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మహాత్మా ప్రెస్ క్లబ్ ప్రెసిడెంట్ వాసవి క్లబ్ జోన్ చైర్మన్ జల్లిపల్లి దేవరాజు ఆనందం వ్యక్తం చేశారు . ఈ కేరళలో గెలుపు రాహుల్ గాంధీ మరియు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాజీ కేంద్ర మంత్రివర్యులు రాజ్యసభ సభ్యురాలు రేణుక చౌదరి విస్తృత ప్రచారం నిర్వహించడం వల్లనే విజయం సాధ్యమైందని అన్నారు. అలాగే రేవంత్ రెడ్డి రానున్న కాలంలో దేశం మొత్తం తిరిగి ఒక స్టార్ క్యాంపెనర్గా ఎదుగుతున్నారన్నారు. రేవంత్ రెడ్డి ప్రభావం చాలా రాష్ట్రాలలో ఉంటుందని. అలాగే రాహుల్ గాంధీ కి తోడుగా రేవంత్ రెడ్డి బిజెపిని అడ్డుకుంటున్నారని అన్నారు. రేవంత్ రెడ్డి ఒక జాతీయ నాయకుడిగా ఎదగటం నిజంగా తెలంగాణ ప్రజలందరూ కూడా గర్వంగా ఉందని తెలిపారు.

# అక్షర దేవాలయమా? విద్యార్థుల పాలిట మృత్యుపాశమా?

**- నిర్లక్ష్యం వీడండి - నిరుపేద విద్యార్థుల ప్రాణాలను కాపాడండి!**

మేకార్తి దినపత్రిక
కథల్వాడి పాఠశాల నిర్మాణంలో నాసిరకం' దందా.. అధికారుల నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహారం! జుక్కల్ (నియోజకవర్గం): ప్రభుత్వాలు మారుతున్నాయి, పథకాలు మారుతున్నాయి. కానీ మారుమూల గ్రామాల్లో పేద విద్యార్థుల తలరాతలు మాత్రం మారడం లేదు. కామారెడ్డి జిల్లా జుక్కల్ మండలంలోని కథల్వాడి గ్రామంలో నిర్మిస్తున్న పాఠశాల భవనం, విద్యా శాఖ కాంట్రాక్టర్ల నిర్లక్ష్యానికి సజీవ సాక్ష్యంగా నిలుస్తోంది. భవిష్యత్ పౌరులను తీర్చిదిద్దాల్సిన బడి, నిర్మాణ దశలోనే 'కూలడానికి సిద్ధంగా' ఉండటం స్థానికంగా కలకలం రేపుతోంది. మట్టి ఇటుకలు.. కుళ్లిన సిమెంటు! నిర్మాణంలో కనీస ప్రమాణాలు పాటించడం లేదని గ్రామస్తులు మండిపడుతున్నారు. నాసిరకం ఇటుకలు, నాణ్యత లేని సిమెంటుతో గోడలు లేపుతున్నారు. వేళ్లతో గీకితే ఊడిపోయేలా ఉన్న ఈ గోడలు, రేపు వందలాది మంది విద్యార్థుల బరువును, ప్రకృతి వైపరీత్యాలను ఎలా తట్టుకుంటాయని మేధావులు ప్రశ్నిస్తున్నారు. "ఇది పాఠశాలా లేక విద్యార్థుల కోసం నిర్మిస్తున్న సమాధా?" అంటూ తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. శిథిలావస్థకు చేరిన కొత్త భవనం! విచిత్రం ఏమిటంటే, ఈ భవనం ఇంకా ప్రారంభోత్సవానికే నోచుకోలేదు,



కానీ అప్పుడే శిథిలావస్థకు చేరుకుంది. గోడలు పగుళ్లు ఇస్తున్నాయి, సిమెంటు పెచ్చులు ఊడిపోతున్నాయి. మారుమూల గ్రామం కావడంతో తాము అడిగే వారు లేరనే ధీమాతో కాంట్రాక్టర్ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నాడని సమాచారం. నిద్రపోతున్న అధికారులు. జరగరానిది జరిగితే ఎవరిది బాధ్యత? క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాల్సిన ఇంజనీరింగ్ అధికారులు ఏసీ గదులకే పరిమితమయ్యారా? అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. రేపు పొద్దున పాఠశాల నడుస్తున్న సమయంలో భవనం కూలి ప్రాణనష్టం జరిగితే, సమాధానం చెబుతారు? కోసం పసి ప్రాణాలను బలిపీఠం మీద పెడతారా? వార్త సారాంశం: ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి, కథల్వాడి పాఠశాల నిర్మాణాన్ని పరిశీలించాలి. నాణ్యత లేని నిర్మాణాన్ని కూల్చివేసి, బాధ్యులైన కాంట్రాక్టర్లపై, నిర్లక్ష్యం వహించిన అధికారులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

# యువ రైతు ఘనపురం లక్ష్మణ్‌కు ఘన సన్మానం..

మేకార్తి దినపత్రిక
భైరాపూర్ గ్రామానికి చెందిన యువ రైతు ఘనపురం లక్ష్మణ్‌ను గ్రామంలో ఘనంగా సన్మానించారు. ఒక ఎకరాకు 49 క్వింటాళ్ల ధాన్యం దిగుబడి సాధించి, 70 కిలోల బస్తాలుగా 70 బస్తాలు పండించి



గ్రామంలోనే అత్యధిక పంటను సాధించిన రైతుగా గుర్తింపు పొందారు. ఈ అద్భుతమైన దిగుబడి సాధించినందుకు లక్ష్మణ్‌ను ఉత్తమ రైతుగా గ్రామ ప్రజలు, అధికారులు అభినందిస్తూ సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మొగల్ గోండా, ఏ డి ఓ అరుణ ఏఈఓ రాజేష్ గ్రామ కార్యదర్శి కుమారి మేడమ్, గ్రామ పెద్దలు గోపీనాథ్, పండరి పటేల్, టీ. సంజీవ్, మార్కెట్ కమిటీ సభ్యుడు రాంబాబు, రైతులు సంపంగి భాగయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, లక్ష్మణ్ వంటి రైతులు ఆధునిక పద్ధతులతో అధిక దిగుబడులు సాధించడం ఇతర రైతులకు ఆదర్శంగా నిలుస్తుందని తెలిపారు.

# అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ లో ఆదివాసుల తరలింపు, పరోక్ష వేధింపులను మానుకోవాలి

**- మానవ హక్కుల వేదిక రాష్ట్ర కార్యదర్శి పి శంకర్**

మేకార్తి దినపత్రిక
నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గం నల్లమల్ల ఫారెస్ట్ లోని అమ్రాబాద్ మండలంలో మానవ హక్కుల వేదిక దళిత బహుజన సంస్థలకు చెందిన ఆరుగురు సభ్యుల బృందం సార్లపల్లి గ్రామంలో పర్యటించారు. ముఖ్యంగా మానవ హక్కుల వేదిక రాష్ట్ర కార్యదర్శి శంకర్ మాట్లాడుతూ టైగర్ రిజర్వ్ ప్రాంతం కోసం జరుగుతున్న విస్తాపన, దానికి సంబంధించిన ప్రచారంలో ఉన్న అసత్యాలు ఆశ్చర్యానికి గురిచేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. సార్లపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని కుడిచింత బయలు, తాటిగుండలపెంట, పటవర్లపల్లి, కొల్లం పెంట గ్రామాలు మొదటి విడతలో



విస్తాపనకు గురి అయ్యాయని ఆ విస్తాపనకు ఆదివాసి తెగలే స్వచ్ఛందంగా పెద్ద ఎత్తున ముందుకు వస్తున్నారని రెవిన్యూ మరియు అటవీశాఖ అధికారులు ప్రచారం చేశారు. ఈ సందర్భంగా మానవ హక్కుల వేదిక రాష్ట్ర కార్యదర్శి శంకర్ ప్రభుత్వానికి కొన్ని డిమాండ్లను సమర్పించారు 1. టైగర్ రిజర్వ్ కోసం ఆదివాసుల విస్తాపనను నిలిపివేయాలి 2. కోరంతో కూడిన గ్రామసభ తీర్మానాలు పరిగణలోకి తీసుకోవాలి. తరలింపుకు తాము వ్యతిరేకమని ఆదివాసీ ప్రజలు చేసిన గ్రామసభ తీర్మానాలను ప్రభుత్వం గౌరవించాలి. 3. ఐదవ షెడ్యూల్ ప్రాంతంలో వాళ్లు పొందే హక్కులను పరిరక్షించాలి. అటవీ హక్కుల చట్టాన్ని స్ఫూర్తితో అమలుపరచాలి. వారు ఉన్న ప్రాంతంలోనే విద్యా వైద్యం రవాణా సౌకర్యాలను పెంపొందించాలి. 4. స్థాపనకు సిద్ధంగా లేని ప్రజలపై ప్రత్యక్ష మరియు పరోక్ష వేధింపులను మానుకోవాలి 5. మాలను వదిలి వెళ్ళడానికి సిద్ధంగా ఉన్నవారికి ప్రభుత్వం నోటి మాటగా కాకుండా హామీలకు చట్టబద్ధత కల్పించి వారిని తరలించారు. ఈ నిజ నిర్ధారణ బృందంలో మానవ హక్కుల వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్ తిరుపతయ్య రాష్ట్ర కమిటీ సభ్యులు తాళ్ల రోహిత్, సంజీవ్, శ్రీధర్, భరత్ తదితరులు పాల్గొన్నారు.

# మనవళ్ల జన్మదిన వేడుకల్లో పాల్గొన్న పోచారం కుటుంబ సభ్యులు..

మేకార్తి దినపత్రిక



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి సమక్షంలో ఆయన మనవళ్లు రిషిక్ రెడ్డి రుషాంక్ రెడ్డి 14వ జన్మదిన వేడుకలు హైదరాబాద్‌లోని వారి నివాసంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తాత-నానమ్మలు పోచారం శ్రీనివాసరెడ్డి, పుష్ప తాత-అమ్మమ్మలు గూడూరు భాస్కర్ రెడ్డి, వినోద సమక్షంలో జన్మదిన కేక్ కట్ చేయించి, చిన్నారులకు ఆశీర్వాదాలు అందజేశారు. అలాగే మాజీ డిసిసిబి చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి, సోని రెడ్డి దంపతులు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి పిల్లలను ఆశీర్వదించారు. పుట్టిన రోజు సందర్భంగా రిషిక్ రెడ్డి, రుషాంక్ రెడ్డి తమ పెద్దల ఆశీర్వాదాలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ మాజీ ఎంపీపీ గుడాల విఠల్ కూడా పాల్గొన్నారు.

# శ్రీశైలం హైదరాబాద్ ప్రధాన రహదారి ఆక్టోపస్ మలుపు వద్ద బస్సు కారు ఢీ

**- ఘటనలో ఇద్దరు మృతి... పలువురికి గాయాలు**

మేకార్తి దినపత్రిక
హైదరాబాద్ శ్రీశైలం ప్రధాన రహదారిలో కారు మరియు ఆర్టీసీ బస్సు ఢీకొనడంతో ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ప్రమాదంపై దోమల పెంట ఎస్సై జయన్న తెలిపిన వివరాల ప్రకారం హైదరాబాదులోని భరత్ నగర్ కాలనీకి చెందిన తొమ్మిది మంది శ్రీశైలం మల్లన్న దేవదర్శనం చేసుకుని తిరిగి వస్తుండగా హైదరాబాద్ నుండి శ్రీశైలం వెళ్తున్న ఆర్టీసీ బస్సు దోమలపెంట గ్రామానికి సుమారు 12 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఆక్టోపస్ మలుపు వద్ద కారు ఓవర్ టెక్ చేస్తుండగా దూరంగా వస్తున్న ఆర్టీసీ బస్సు ఢీకొన్న ఘటనలో కారు నుజ్జు నుజ్జు అయింది. ఈ ప్రమాదంలో జగదాంబ అనే మహిళ అక్కడికక్కడే మృతిచెందగా కారు నడుపుతున్న




డ్రైవర్ రక్షిత్ అచ్చంపేట ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. క్షతగాత్రులను 108 అంబులెన్స్ ద్వారా అచ్చంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స అందించిన అనంతరం పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ కి తరలించినట్లు తెలిపారు. ప్రమాదం జరిగిన వెంటనే శ్రీశైలం హైదరాబాద్ వెళుతున్న ఇతర ప్రయాణికులు అతి కష్టం మీద కారులో ఇరుక్కుపోయిన వారిని బయటకు తీసి 108 ద్వారా ఆసుపత్రికి తరలించే చర్యలు చేపట్టారు. సమాజంపై దోమల పెంట ఎస్సై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

# వివేకానంద పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు ఘన సన్మానం..




మేకార్తి దినపత్రిక
కామారెడ్డి పట్టణంలోని వివేకానంద పాఠశాల విద్యార్థులు ఇటీవల వెలువడిన పదవ తరగతి పరీక్షా ఫలితాలలో అద్భుత ప్రతిభను కనబరిచారు. జిల్లా స్థాయిలో గజవాడ సాత్విక 583/600 మార్కులు సాధించి ప్రతిభ చాటగా, పాఠశాల మొత్తం వంద శాతం ఉత్తీర్ణత సాధించింది. అదేవిధంగా 500 మార్కులకు పైగా 30 మంది విద్యార్థులు సాధించడం విశేషం. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ కేశిరెడ్డి గురువేందర్ రెడ్డి మాట్లాడుతూ, ఈ సంవత్సరం పరీక్షా ఫలితాలలో విద్యార్థులు అద్భుత విజయాన్ని సాధించారని తెలిపారు. ప్రతి విద్యార్థి కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించడం తమకు ఆనందంగా ఉందన్నారు. గురువుల అంకితభావం, తల్లిదండ్రుల సహకారంతోనే ఈ విజయాలు సాధ్యమయ్యాయని పేర్కొన్నారు. ఈ విజయోత్సవ సందర్భంగా ప్రతిభ కనబరిచిన విద్యార్థులను మెమెంటోలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ వీర భద్రప్ప, డైరెక్టర్ రవి రెడ్డి, చందుపట్ల శ్రీకాంత్ తదితరులు పాల్గొని విద్యార్థులను మరియు ఉపాధ్యాయులను అభినందించారు.

# ఉప్పునుంతల దుందుభి వాగు నుండి అక్రమ ఇసుక రవాణా

**- రాత్రివేళ అక్రమ ఇసుక రవాణా తరలింపు కు అధికారులతో ఒప్పందాలు**

మేకార్తి దినపత్రిక
నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం ఉప్పునుంతల మండలంలో రాత్రి పగలు తేడా లేకుండా ఇసుక అక్రమ రవాణా కొనసాగిస్తున్నారు. తెలంగాణ ప్రభుత్వం అందరికీ ఇసుక అందించాలనే లక్ష్యంతో మన ఇసుక -మన వాహనం పథకాన్ని ప్రవేశపెట్టిన, అధికారుల స్వార్థం వల్ల అది అక్రమ రవాణా చేసే వారి పాలిట వరంగా మారింది. జిల్లా కలెక్టర్ అనుమతి లేకుండా ఇసుక రవాణా



చేయకూడదని జారీ చేస్తున్నప్పటికీ మండల స్థాయిలో మాత్రం అది అమలు కావడం లేదు. అక్రమ ఇసుక రవాణా చేసే వారితో కొందరు అధికారులు కలిసి రాత్రి వేళల్లో అక్రమ రవాణాకు గ్రీన్ సిగ్నల్ ఇస్తూ వారితో ఒప్పందాలు కుదుర్చుకుంటున్నారని విమర్శలు వస్తున్నాయి. అక్రమ ఇసుక రవాణా చేసే ఒక్కో ట్రాక్టర్ నుంచి అధికారులు 10 నుండి 15వేల రూపాయలు వరకు వసూలు చేసి అక్రమ రవాణాకు సహకరిస్తున్నట్లు తెలిసింది. రాత్రి సమయాలలో అక్రమ రవాణా కు పాల్పడి ట్రాక్టర్లు గ్రామాల నుంచి పరుగులు పెడుతుండడంతో గ్రామస్తులు మరియు పట్టణ ప్రజలు నిద్రలేని రాత్రులు గడుపుతున్నారు. ఇప్పటికైనా ఉన్నత అధికారులు స్పందించి అక్రమ ఇసుక రవాణా పై ప్రత్యేకంగా ఏర్పాటు చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

PRINTED,PUBLISHED & OWNED BY MEKARTHI SRINIVAS, Printed at SUNDAY PRINTING PRESS, H.No. 3-4297, SARASWATHI COMPLEX,SVN COLONY GUNTUR,ANDHRA PRADESH-522006.& Published from H.No. 12-166, RAJIV NAGAR,MUSTABAD, RAJANNA SIRICILLA DISTRICT-505404 TELANAGNA,.
RNI No.TGTEL /25/A2356,Editor : MEKARTHI SRINIVAS, Cell: 9014726022.e-mail: MEKARTHI DINAPATRIKA@gmail.com